
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
గరిష్టం 29.0
కనిష్టం 24.2
సూర్యాపేట
7
శుక్రవారం 11 అక్టోబరు 2024





నూతనకల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వెళ్లిరా గౌరమ్మ

● సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగింపు ● చివరి రోజు తరలివచ్చిన ఆడపడుచులు

తీరొక్క పూలతో తొమ్మిది రోజులుగా సాగిన బతుకమ్మ వేడుకలు చివరి రోజైన గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. వీధివీధి ఊరువాడా, పట్టణం తేడా లేకుండా కన్నుల పండువగా సాగింది. రకరకాల పూలతో ఎత్తయిన బతుకమ్మలను పేర్చి ఆడపడుచులు మురిసిపోయారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఒకచోట చేరి ఆడుతూ పాడుతూ వేడుకను వైభవంగా నిర్వహించారు. వేడుకలతో జిల్లా వ్యాప్తంగా సందడి నెలకొంది. పూజల అనంతరం గౌరమ్మను స్థానిక చెరువులు, కుంటలు, కాల్వల్లో గంగమ్మ ఒడికి చేర్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి హాజరయ్యారు.





సూర్యాపేటలోని సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళ

10



గరిడేపల్లిలో గౌరమ్మలతో ఎత్తయిన బతుకమ్మలు



తాగునీటి ఎద్దడికి చెక్

- అమృత్-2.0 కింద రూ.461 కోట్లు మంజూరు
- హుజూర్‌నగర్ మినహా నాలుగు మునిసిపాలిటీలకు నిధులు
- అత్యధికంగా సూర్యాపేటకు రూ.45 కోట్లు, తక్కువగా నేరేడుచర్లకు రూ.11 కోట్లు



జిల్లాలోని మునిసిపాలిటీల్లో తాగునీటి ఇబ్బందులు ఇక తీరనున్నాయి. మౌలిక వసతుల కల్పన కోసం అమృత్-2 పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. మొత్తం ఐదు మునిసిపాలిటీలుండగా, నాలుగింటికి నిధులు మంజూరయ్యాయి. హుజూర్‌నగర్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేయడంతో అమృత్ పథకం నుంచి ఈ మునిసిపాలిటీని మినహాయించారు. సూర్యాపేట మునిసిపాలిటీకి రూ.45కోట్లు, కోదాడకు రూ.25.80 కోట్లు, నేరేడుచర్లకు రూ.11కోట్లు, తిరుమలగిరికి రూ.30 కోట్లు మంజూరయ్యాయి. మొత్తంగా రూ.111.8 కోట్లు మంజూరయ్యాయి. వీటితో తాగునీటి సరఫరాకు అవసరమైన పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణంతో పాటు ఇంటింటికీ నల్లాలు అమర్చే పనులు చేపట్టనున్నారు. ఈ పనులను రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. 9

రెసిడెన్షియల్ స్కూల్ కోసం నిరసన



మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న యువకులు

తుంగతుర్తి, అక్టోబరు 10 : తుంగతుర్తి కేంద్రానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. గురువారం తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితి ఆధ్వర్యంలో రెండో రోజూ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై మోకాళ్ల మీద నడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి సాధన సమితి సభ్యులు తడకమళ్ల రవికుమార్, మట్టిపెల్లి వెంకట్ మాట్లాడుతూ తొండ తిరుమలగిరిలో నిర్వహిస్తున్న శంకుస్థాపన కార్యక్రమాన్ని బేషరతుగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు మట్టిపెల్లి శ్రీశైలంయాదవ్, బొంకూరి మల్లేష్, మధు, శ్రీకాంత్, వెంకటేష్, నాగమల్లు, రాజశేఖర్, అనిల్, సురేష్, బాలకబూష్ణ, బన్నీ పాల్గొన్నారు.

ప్రకృతి కనికరించినా..

ప్రభుత్వానికి కనికరమేదీ



బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబరు 10 : రాష్ట్రంలో ప్రకృతి కరుణించినా, ప్రభుత్వానికి మాత్రం కనికరం లేకుండా పోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సద్దులచెరువు మినీట్యాంకు బండి వద్ద బతుకమ్మ వేడుకల్లో మాట్లాడారు. బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. కావాలనే పండుగ పేరుతో రాజకీయాలు చేస్తూ తూతూ మంత్రంగా ఏర్పాట్లు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం ప్రత్యేక నిధులు కేటాయించుకొని ఎంతో సంబరంగా పండుగను జరుపుకుంటే అధికార కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ పండుగలు, పాటలంటే ఏమాత్రం ఇష్టంలేదని కనీసం మైకులు కూడా మోగే పరిస్థితి లేదన్నారు. ఆడపడుచులంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో బతుకమ్మ పండుగ ఖండాతరాలు వ్యాపించిందన్నారు. పండుగపూట రాజకీయాలు మాట్లాడడం సరికాదని అనుకున్నా కానీ ప్రస్తుత పండుగపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం బాధాకరమన్నారు. ఆడపడుచుల పండుగపై ఇంత అక్కసు సరికాదన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్‌కుమార్, నాయకులు గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, కౌన్సిలర్లు తాహెర్‌పాషా, నిమ్మల స్రవంతి, ఆకుల కవిత పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను అక్టోబర్ 21, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన ఋణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
220005000952	[illegible] లక్ష్మీ
శాఖ పేరు: [illegible]	
069505011590	[illegible]
069505012201	[illegible]
శాఖ పేరు: [illegible]	
222605001039	[illegible]
శాఖ పేరు: [illegible]	
395505004469	[illegible]
395505005745	[illegible]
శాఖ పేరు: [illegible]	
376905006082	[illegible]
శాఖ పేరు: [illegible]	
221805001354	చింతకుంట కావలి వెంకయ్య
శాఖ పేరు: గద్వాల్	
092005011134	[illegible]
శాఖ పేరు: [illegible]	
774105000972	దండురాజు కార్తీక్
శాఖ పేరు: [illegible]	
222905000761	నీల వెంకటేశం
222905000748	[illegible] శ్రీకాంత్
శాఖ పేరు: [illegible]	
179305007311	వేముల వెంకటేశం గౌడ్
179305007445	వేముల వెంకటేశం గౌడ్
179305006628	భాస్కరరాయుని వంశీ కృష్ణ
శాఖ పేరు: [illegible]	
221905000592	[illegible]
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362905006112	వేముగంటి శ్రీనివాస్
శాఖ పేరు: హుజూర్‌నగర్	
431405004508	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- బొటానికల్ గార్డెన్స్	
437405000662	బి విష్ణుసాగర్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible] రోడ్	
483405000056	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ [illegible]	
775405000154	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]-2	
492705000043	[illegible] రాజేందర్
శాఖ పేరు: హైదరాబాద్-కూకట్ పల్లి మెయిన్ రోడ్	
416605001061	అనిల్ కుమార్ [illegible]

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-చందానగర్	
058805007001	ఈగలపాటి వెంకట సత్యనారాయణ
శాఖ పేరు: హైదరాబాద్-చార్మినార్	
024205008443	నామ రామ కృష్ణ
శాఖ పేరు: హైదరాబాద్-హబ్సిగూడ	
006905015759	రాజేష్ కుమార్ నీలం
శాఖ పేరు: హైదరాబాద్- హయత్‌నగర్	
238405001651	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
333305000813	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
231905000944	శ్రీనివాసరావు బందారు
231905001040	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- శేరిలింగంపల్లి	
131705002976	[illegible]
శాఖ పేరు: [illegible]	
439605000873	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల ఆంధ్రప్రదేశ్	
351405009649	[illegible] ఆంజనేయులు
శాఖ పేరు: జగిత్యాల	
280805008261	చంద్రయ్య [illegible]
280805006550	[illegible]
280805009006	[illegible]
శాఖ పేరు: జనగాం	
070305015010	[illegible]
070305017175	[illegible]
శాఖ పేరు: కామారెడ్డి	
069605010881	[illegible]
శాఖ పేరు: [illegible]	
220505000656	[illegible] శ్రీనివాస్
శాఖ పేరు: ఖమ్మం	
068405006775	[illegible]
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130805006276	[illegible]
శాఖ పేరు: [illegible], తెలంగాణ	
363305003853	గాదెబోయిన కృష్ణ
363305004197	కొనుగంటి వెంకట రెడ్డి
శాఖ పేరు: [illegible]	
222205001351	చిన్నపాగ ఆంజనేయులు
శాఖ పేరు: కూకట్‌పల్లి, ప్రగతి నగర్	
277705002829	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి-నిజాంపేట్	
180505003250	[illegible]
180505003001	[illegible]
180505003373	[illegible]

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
068905031975	[illegible]
శాఖ పేరు: [illegible]	
069005024524	[illegible]
శాఖ పేరు: మిర్యాలగూడ	
280605008187	[illegible] గోవిందమ్మ
శాఖ పేరు: [illegible]	
220805001757	[illegible]
శాఖ పేరు: [illegible]	
377705006439	[illegible]
377705005509	[illegible]
శాఖ పేరు: నిర్మల్	
153305011632	[illegible]
153305014072	[illegible]
శాఖ పేరు: నిజామాబాద్	
653105007731	[illegible]
శాఖ పేరు: [illegible]	
749205001873	[illegible]
శాఖ పేరు: పెద్దపల్లి	
068305013272	[illegible]
068305015339	[illegible]
శాఖ పేరు: [illegible]	
131605003027	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069105013286	[illegible]
069105021483	[illegible]
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363205007728	[illegible]
శాఖ పేరు: సూర్యాపేట	
280705008695	[illegible]
శాఖ పేరు: [illegible]	
132005003026	[illegible]
శాఖ పేరు: వికారాబాద్	
395805003451	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131105023446	[illegible]
శాఖ పేరు: వరంగల్	
020105011870	[illegible]
020105012618	[illegible]
శాఖ పేరు: వరంగల్-[illegible] రోడ్	
092205008181	[illegible]
శాఖ పేరు: జహీరాబాద్	
083605016269	[illegible]
శాఖ పేరు: [illegible]	
307305001280	[illegible]
307305001336	[illegible]
శాఖ పేరు: [illegible]	
306505000925	[illegible]
శాఖ పేరు: [illegible]	
270705001566	[illegible]

తేది: 11.10.2024
ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, నిర్మల్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), ఖమ్మం, నాగర్‌కర్నూల్, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్, రంగారెడ్డి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి

చౌటుప్పల్ టౌన్, అక్టోబరు 10: యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రాంతం నుంచి వెలుతున్న ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చాలని భూ నిర్వాసితులు కోరారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో వారు గురువారం హైదరాబాద్‌లో ఎన్‌హెచ్‌ఏఐ రీజినల్ అధికారి పి. శివశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా భూ నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు.

పూర్ణగిరి ఆలయంలో హుండీ ధ్వంసం

భువనగిరి రూరల్, అక్టోబరు 10: యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి పూర్ణగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని హుండిని ధ్వంసం చేసి దాదాపు రూ.40వేల నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. ఆలయ అటెండరు బత్తిని వెంకటేశ్ గురువారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచేందుకు ప్రయత్నించగా అప్పటికే ఆలయ ప్రధాన ద్వారం తెరిచి ఉంది. లోనికి వెళ్లి చూడగా హుండీ ధ్వంసమై ఉండడంతో ఈ విషయమై ఆలయ ప్రధాన అర్చకుడు పవన్‌కుమార్‌శర్మకు సమాచారం ఇచ్చారు. ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుండీలో రూ.40వేల నగదు అపహరణకు గురైనట్లు పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జూదరుల అరెస్టు

భువనగిరి రూరల్, అక్టోబరు 10: పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. భువనగిరి పట్టణ శివారులో పేకాట ఆడుతున్న భువనగిరికి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద రూ.23,610ల నగదు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.



సమీప గ్రామాల విలీనంతో..

మున్సిపాలిటీల విస్తరణతో వార్డుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పరిసర గ్రామాలను మునిసిపాలిటీల్లో విలీనం చేయడం ద్వారా పట్టణ జనాభా మరింతగా పెరుగుతూ వస్తోంది. జనాభాకు అనుగుణంగా సౌకర్యాల కల్పన కొరవడడంతో మునిసిపాలిటీ పరిధిలోని శివారు వార్డుల్లో అభివృద్ధి కుంటుపడు తోందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. మిర్యాలగూడ మండలంలోని నందిపాడు గ్రామపం చాయతీ పరిధిలోని గ్రామాలు, వెంకటాద్రిపాలెం, హైదలాపురం పరిధిలోని ఇందిరమ్మ కాలనీతో కలుపుకుని మిర్యాలగూడ మునిసిపాలిటీని 28కిలో మీటర్ల మేర విస్తరించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మిర్యాలగూడ పట్టణ జనాభా 1,09,891 మంది కాగా, విలీన గ్రామాలతో పాటు పెరిగిన జనాభా కలుపుకుని ప్రస్తుతం లక్షా 37వేల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అప్పుడు 36వార్డులు ఉండగా వాటిని 48 వార్డులుగా పునర్విభజించారు. థర్డ్ గ్రేడ్ మునిసిపాలిటీగా 1941లో ఏర్పాటైన నల్లగొండ మునిసి పాలిటీ ప్రస్తుతం ప్రథమ శ్రేణికి చేరుకుంది. 32 కిలో మీటర్లు విస్తరించిన మునిసిపాలిటీలో 2011 లెక్కల ప్రకారం 1,65,328 మంది జనాభా ఉంది. ప్రస్తుతం 2 లక్షలకు పైగా జనాభా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మునిసిపాలిటీల్లో పెరుగుతున్న జనాభా, నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాకు అవసరమైన నిర్మాణ పనులను చేపట్టినట్లు సంబంధిత అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. మునిసిపాలిటీల్లో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 కింద నిధులు మంజూరు చేసింది.

తాగునీటి ఎద్దడికి చెక్

● అమృత్-2.0లో రూ.461కోట్లు మంజూరు ● ఉమ్మడి జిల్లాలో 17మునిసిపాలిటీలకు నిధులు ● 30ఏళ్ల జనాభా అంచనాతో పనులు



మిర్యాలగూడలోని మునిసిపల్ కార్యాలయం

మిర్యాలగూడ, అక్టోబరు 10: పరిపాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం 2018లో నూతనంగా మునిసిపాలిటీలుగా ఏర్పాటు చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 మేజర్ గ్రామపంచాయతీలకు మునిసిపాలిటీ హోదా కల్పించారు. గతంలో ఉన్న జిల్లాలోని ఏడు మునిసిపాలిటీలను కలుపుకుని మొత్తం 19మునిసిపాలిటీల్లో 17మున్సిపాలిటీల్లో మంచి నీటి ఎద్దడిని నివారించేందుకు అమృత్-2.0లో రూ.461 కోట్లు నిధులు మంజూరు చేశారు. ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో వార్డుల్లో తాగునీటి సరఫరా అవసరమైన పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణంతో పాటు ఇంటింటికీ నల్లాలు అమర్చే పనులు చేపట్టనున్నారు.

నీటి కొరత, జనాభా ఆధారంగా

మునిసిపాలిటీల్లో పెరుగుతున్న జనాభాను, నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాకు అవసరమైన నిర్మాణపనులను చేపట్టినట్లు సంబంధిత అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రతి మనిషికీ ప్రతిరోజూ 135 లీటర్ల నీటిని అందించాలన్న జాతీయ విధానంతో మున్సిపాలిటీలలో నీటి సరఫరాకు అమృత్-2 కింద చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం మునిసిపాలిటీల్లో ఉన్న జనాభా బట్టి ఏటా 2.5శాతం పెరుగుదల అంచనాతో మరో 30 ఏళ్ల వరకు పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా రక్షిత మంచినీరు సరఫరా చేసే లక్ష్యంతో తయారు చేసిన ప్రతిపాదనలు అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు. మిర్యాలగూడ మునిసిపాలిటీలో ప్రస్తుతం లక్షా 37 వేల జనాభాగా అంచనా వేసి మరో 30 ఏళ్లలో 2లక్షల 50 వేల వరకు జనాభా పెరుగుతుందనే అంచనాతో పెద్దదేవులపల్లి రిజర్వాయర్ వద్ద గతంలో ఉన్న 10ఎంఎల్‌డీ ట్యాంకుకు తోడు నూతనంగా 20ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన సంప్‌హౌస్ నిర్మాణం, వాటర్ ట్యాంకు తండా వద్ద ఫిల్టర్‌బెడ్ ఏర్పాటుతో పాటు పైపులైన్‌ల నిర్మాణ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలుస్తోంది.

అంచనాకు అనుగుణంగా ఏర్పాట్లు



జాతీయ కొలమానం ప్రకారం ప్రతి ఏటా మునిసిపాలిటీలో పెరుగుతున్న జనాభా శాతాన్ని గణనలోకి తీసుకుని 30ఏళ్ల వరకు నీటి సరఫరాకు సబంధించిన పనులను రెండేళ్లలో పూర్తవుతాయి. మిషన్ భగీరథ అధికారులు తాగు నీటి సరఫరా కొనసాగిస్తారు. ఐదేళ్ల వరకు పబ్లిక్‌హెల్త్ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుంది.

కె. వెంకటేశ్వర్లు, ఎస్‌ఈ, పబ్లిక్‌హెల్త్.

ఏ మునిసిపాలిటీకి ఎన్ని నిధులు

మిర్యాలగూడకు రూ.93.40 కోట్లు, నల్లగొండకు రూ.56.75 కోట్లు, చిట్యాలకు రూ.12.50 కోట్లు, నకిరేకల్‌కు రూ.25 కోట్లు, హాలియాకు రూ.15.20 కోట్లు, నందికొండకు రూ.44 కోట్లు, చండూరుకు రూ.9.20 కోట్లు, సూర్యాపేటకు రూ.45కోట్లు, కోదాడకు రూ.25.80 కోట్లు, నేరేడుచర్లకు రూ.11కోట్లు, తిరుమలగిరికి రూ.30 కోట్లు, చౌటుప్పల్‌కు రూ.21కోట్లు, మోత్కూరుకు రూ.12కోట్లు, భువనగిరికి రూ.21.80 కోట్లు, యాదగిరిగుట్టకు రూ.38.64 కోట్లు, ఆలేరుకు రూ.12 కోట్లు, పోచంపల్లి మునిసిపాలిటీకి రూ.17.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మొత్తంగా రూ.461 కోట్లు మంజూరైన అమృత్-2 నిధులతో 17 మున్సిపాలిటీల్లో 74ఓవర్‌హెడ్ ట్యాంకులు, సుమారు 673కిలో మీటర్ల గ్రావిటీ పైపులైన్‌ల ద్వారా 41,883 ఇళ్లకు నల్లాల బిగించనున్నారు. గత జూలై చివరి వారం నుంచి పనులు ప్రారంభించగా 24నెలల్లో పనులు పూర్తి చేసేలా కేఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. హుజూర్‌నగర్, దేవరకొండ మునిసిపాలిటీల్లో గతంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాకు ఏర్పాట్లు చేసినందున అమృత్-2.0లో ఈ రెండు మునిసిపాలిటీలను మినహాయించినట్లు తెలుస్తోంది.

నిత్యపూజా కైంకర్యాలు

ఉదయం 3.30 గంటలకు ఆలయాన్ని తెరుస్తారు
సుప్రభాతసేవ: ఉదయం 3.30నుంచి4.30వరకు
ఆరాధన: 4-4.30 వరకు, **బాలభోగం:** 4.30-5.15వరకు
నిజాభిషేకం: 5.15 నుంచి 6.15 గంటల వరకు
సహస్రనామార్చనలు: 6.15నుంచి 7గంటల వరకు
రాజభోగం: 12.00నుంచి ఒంటి గంట వరకు,
మధ్యాహ్నం 1-4 వరకు సర్వ దర్శనాలు.
తిరువారాధన: సాయంత్రం 7నుంచి7.0గంటల వరకు
సహస్రనామార్చన: రాత్రి 7.30నుంచి 8.15గంటల వరకు
రాత్రి నివేదన: రాత్రి 9:30 గంటల నుంచి 9:45 వరకు
శయనోత్సవ దర్శనం: 9.30- 9.45 ద్వార బంధనం
ఉచిత దర్శనం: ఉదయం 7 నుంచి 9 గంటల వరకు
తిరిగి సాయంత్రం 5-7 రాత్రి 8.15-9 గంటల వరకు
వీఐపీ వేళలు: ఉదయం 9-10, సాయంత్రం 4-5వరకు..
భువనగిరి అర్బన్



చికెన్ ధరలు

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.148	220	250
సూర్యాపేట	రూ.135	200	230
నల్లగొండ	రూ.134	200	224

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	589.10 అడుగులు
టీఎంసీలు	309.3558
ఎడమకాల్వకు నీటి విడుదల	9,076
కుడికాల్వకు	10,350
విద్యుత్ కేంద్రం ద్వారా	28,948
సాగర్‌కు నీటి రాక	69,035
ఎస్ఎల్‌బీసీ ద్వారా	2,400 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	57,574 క్యూసెక్కులు

- నాగార్జునసాగర్

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	45.46 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	33,461
నీటి విడుదల	36,938

- మేళ్లచెర్వు

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	644.50 అడుగులు
టీఎంసీలు	4.33
ఇన్‌ఫ్లో	1408.96 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	1408.96 క్యూసెక్కులు

- కేతేపల్లి

పిడుగుపాటుతో మహిళా కూలీ మృతి

● మరో ముగ్గురికి గాయాలు

అడవిదేవులపల్లి, అక్టోబరు 10: పిడుగుపాటుకు గురై ఓ మహిళా కూలీ మృతిచెందింది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగింది. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమి(45), మరో ఐదుగురు కూలీలతో కలిసి అదే గ్రామానికి చెందిన సమీప బంధువు మిర్చి తోటలో కలుపు తీసేందుకు వెళ్లారు. సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వర్షం కురుస్తుండడంతో హనిమి, పొలం యజమాని సక్రియాతో పాటు మిగతా కూలీలు సమీపంలోని ఓ వేప చెట్టు కింద కూర్చున్నారు. ఈ క్రమంలో భారీ శబ్ధంతో పిడుగు చెట్టు మీదుగా పాతులోతు హనిమిపై పడడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఆమె పక్కన ఉన్న కూలీలు సక్రియా, కళావతి, గూగ, స్నేహ తప్పారు. మిగిలినవారు కేకలు వేయడంతో వెంటనే సమీప పొలాల్లోని రైతులు అక్కడికి చేరుకున్నారు. గాయపడిన ఇద్దరిని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలు హనిమికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతురాలి పెద్ద కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



హనిమి మృతదేహం

పట్నం వదిలి.. పల్లెబాట

● జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

చౌటుప్పల్ రూరల్, చౌటుప్పల్ టౌన్, అక్టోబరు 10: సద్దుల బతుకమ్మ దసరా పండుగ నేపథ్యంలో ప్రజలు గురువారం పట్టణం నుంచి పల్లెబాట పట్టారు. హైదరాబాద్ నుంచి ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రజలు వివిధ వాహనాలలో సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. విజయదశమి పండుగకు ప్రజలు స్వగ్రామాలకు బయలుదేరి వెళుతుండటంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి సందడిగా మారింది. వందలాది వాహనాలు జాతీయరహదారి గుంగా బారులుతీరి వెళ్లాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోల్లో ప్రజలు సొంత గ్రామాలకు పయనమయ్యారు. వాహనాలతో హోటళ్ళు, దాబాలు కిటకిటలాడాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేటు వద్ద దసరా వాహనాల రద్దీ నెలకొంది. టోల్‌గేటు వద్ద వాహనాలు బారులు తీరి వెళ్లాయి. 16గేట్లకు గాను 10 గేట్లకు ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. సాధారణ రోజుల్లో 35 వేలకు పైగా రాకపోకలు సాగిస్తుండంగా దసరా నేపథ్యంలో గురువారం 10 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగించిన్నట్టు నిర్వహకులు తెలిపారు.



చౌటుప్పల్‌లో హైదరాబాద్‌విజయవాడ జాతీయరహదారిపై బారులు తీరిన వాహనాలు

ఫాస్టాగ్‌లతో టోల్‌గేటు వద్ద వాహనాలు సాఫీగా వెళ్ళిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కాకుండ టోల్‌గేటు నిర్వహకులు నియంత్రణ చర్యలు చేపట్టారు. టోల్‌గేటు నిర్వహకులు, ట్రాఫిక్ పోలీసులు జాతయరహదారిపై పెట్రోలింగ్ నిర్వహించి ట్రాఫిక్ జామ్‌కాకుండా చూశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





ధ్వంసమైన కారు, సైదులు (ఫైల్)

వేములపల్లి, అక్టోబరు 10: ఆటోను కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ శివారులోని నార్కట్‌పల్లి- అద్దంకి రహదారిపై గురువారం రాత్రి జరిగింది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన సారంగి సైదులు (40) పాత ఇనుము వ్యాపారం చేసుకుం టూ జీవనం కొనసాగిస్తున్నాడు. సైదులు పనులు ముగించుకొని తన ఆటోలో మిర్యాలగూడకు వెళ్లి తిరిగి గురువారం రాత్రి ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో శెట్టిపాలెం గ్రామ శివారులోని అన్నపరెడ్డిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద రోడ్డు దాటి శెట్టిపాలెం వెళ్తున్న క్రమంలో మిర్యాలగూడకు చెందిన కిరణ్ తన డ్రైవర్ రాఘవేంద్రతో కలిసి కారులో నల్లగొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న క్రమంలో అతివేగంగా వెనుక వైపు నుంచి వచ్చి బలంగా ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో ఆటోలో వెళ్తున్న సైదులు ఎగిరి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. కారు అదుపుతప్పి డివైడర్ దాటి రోడ్డు అవతలి వైపు వెళ్లి మరో కంటైనర్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన సైదులును స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ సైదులును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరచారు. సైదులుకు భార్య సైదమ్మ, కుమారుడు, కూతురు ఉన్నారు. కారులో ప్రయాణిస్తున్న కిరణ్, రాఘవేంద్రలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

భువనగిరి అర్బన్, అక్టోబరు 10: స్వామివారి దివ్యక్షేత్రంలో గురువారం నిత్య కైంకర్యాలు పాంచరాత్రగమశాస్త్ర రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవ మూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించి ఆచార్యులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవ మూర్తులను కల్యాణమండపంలో అధిష్టింపజేసి, విశ్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులను అర్చకులు స్వామివారి శేషవస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ముందుగా సుదర్శన శతక పఠనంతో హోమం పూజలు నిర్వహించారు. ప్రభాతవేళ గర్భాల యంలో స్వామిఅమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చకస్వాములు నిజాభిషేకం, నిత్యార్చనలు చేపట్టారు. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాం ప్రదాయ రీతిలో జరిగాయి. శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 13,40,391ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. ఆలయంలో శనివారం (రేపు) దసర పర్వదినం పుస్కరించుకొని శమిపూజ నిర్వహిస్తారు. తూర్పు రాజగోపురం ఎదురుగా సాయంత్రం 5.30గంటలకు వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పూజలు చేపట్టనున్నట్లు ఈవో తెలిపారు.

దుర్గాదేవిగా శ్రీ పర్వతవర్ధిని

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అనుబంధ ఆలయం శివాలయం పర్వతవర్ధిని అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు ఎనిమిదో రోజుకు చేరాయి. ఉత్సవాల్లో గురువారం ఆదిపరాశక్తి దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అవతారంలో దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించినట్లు, మహా రూపాల్లో తొలిరూపం దుర్గాదేవి రూపమని, బవబంధాల్లో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే అమ్మవారిగా భక్తులు దుర్గాదేవి కొలుస్తారని ప్రధానార్చకుడు నరసింహమూర్తి ప్రవచించారు. ఎంతో విశిష్టత గల అమ్మవారికి ఉదయం ప్రాతఃకాల పూజలు, అర్చనలు, పారాయణాలు, గాయత్రి జపాలు, లలిత సహస్రనామార్చన, దుర్గాష్టమి పురస్కరించుకొని పూజారులు విశేషంగా చండీ హవనం నిర్వహించారు. మధ్యాహ్నం పూజ నీరాజన మంత్ర పుష్పాలు అర్పించిన అనంతరం సాయంత్రం శ్రీదేవి నవావరణ పూజ, సహస్రనామార్చన నీరాజనం, మంత్ర పుష్పాలు, దుర్గాదేవి స్వరూప సుమాసినీ పూజల తర్వాత అర్చకులు తీర్థ ప్రసాద వితరణ చేశారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

రైస్‌మిల్లులో నూకలు, రేషన్ బియ్యం స్వాధీనం

ఆత్మకూర్(ఎస్), అక్టోబరు 10: సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని పాతర్లపహాడ్ క్రాస్ రోడ్ సమీపంలో గల శ్రీలక్ష్మీమోడ్రన్ రైస్‌మిల్‌లో స్థానికుల సమాచారంతో పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. పెద్ద మొత్తంలో నూకలు, బియ్యం, కుప్పగా పోసిఉండడంతో పీడీఎస్ అని అనుమానంతో వెంటనే సూర్యాపేట సివిల్ సప్లయ్ డీటీ నాగలక్ష్మికి సమాచారం ఇవ్వగా, డీటీ, సిబ్బంది వచ్చి పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. సుమారు 100 క్వింటాళ్ల నూకలు, క్వింటా రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని పంచనామా చేసి టెక్నికల్ అసిస్టెంట్‌తో శాంపిల్ తీయించారు. నూకలు, బియ్యాన్ని సివిల్‌సప్లయి గోడౌన్‌కు తరలించారు. పీడీఎస్ బియ్యం, నూకలు నిల్వ ఉంచినందుకు మిల్లు యజమాని కాసం రమేష్‌పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



మిర్యాలగూడ అర్బన్, అక్టోబరు 10: ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ అస్వస్థతకు గురై ఏరియా ఆస్పత్రిలో చికిత్సపొందతూ గుర్తుతెలియని వృద్ధురాలు(65) గురువారం మృతిచెందింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సెప్టెంబరు 27వ తేదీన తీవ్ర అస్వస్థతకు గురైన వృద్ధురాలిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచినట్లు సీఐ నాగార్జున తెలిపారు. మృద్ధురాలిని గుర్తించిన వారు సెల్: 8712670150, 9966498185 నెంబర్లకు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

50 పశువులు పట్టివేత

తిప్పర్తి, అక్టోబరు 10: ఒడిషా రాష్ట్రం నుంచి అక్రమంగా గోవధకు తరలిస్తున్న 50 పశువులను నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషా రాష్ట్రం నుంచి టీఎస్ 07 యూకే 9701 నెంబరు గల డీసీఎంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌కు తరలిస్తుండగా తిప్పర్తి మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు పట్టుబడ్డాయి. ఆ వాహనంతో పాటు పశువులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సఫావత్ రాజేందర్, డ్రైవర్ మద్దూరి శ్రీశైలం, కూలీలు చిప్పాడ అప్పారావు, శేరం శ్రీనుపై కేసు నమోదు చేశారు. పశువులను మాడ్గులపల్లి మండల పరిధిలోని దాచారం గోశాలకు తరలించినట్లు ఎస్ఐ బి. సాయి ప్రశాంత్ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మాడ్గులపల్లి, అక్టోబరు 10: నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామ శివారులో ఉన్న రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గురువారం మధ్యాహ్నం 105/7ఎ 8 పట్టాల మధ్య గుర్తుతెలియని మృతదేహం పడి ఉండడాన్ని గమనించిన సిబ్బంది గమనించి స్టేషన్ మాస్టర్ అభినవ్ కుమార్‌కు సమాచారం అందించడంతో ఆయన రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న రైల్వే అధికారులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి సుమారు 40 సంవత్సరాలు ఉంటాయని గతంలో చేతి మీద కోసుకున్న గుర్తులు ఉన్నాయని, ముఖం గుర్తు పట్టకుండా ఛిద్రమైందని పోలీసులు తెలిపారు. మృతదేహంపై నల్ల కలర్ టీషర్ట్, బూడిద రంగు ప్యాంటు ఉందని సదరు వ్యక్తి రైలు కింద పడి మృతిచెందాడని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రజిత తెలిపారు.

సద్దుల సంబురం



తుంగతుర్తి మండలం తూర్పుగూడెంలో బతుకమ్మతో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు



మఠంపల్లిలో శివలింగం ఆకారంలో బతుకమ్మను తీర్చిదిద్దిన మహిళ



సూర్యాపేటలో బతుకమ్మ నిమజ్జనం చేస్తున్న జగదీ‌ష్‌రెడ్డి దంపతులు



సూర్యాపేటలో బతుకమ్మకు పూజలు చేస్తున్న మహిళలు



సూర్యాపేటలో..



కోదాడ జడ్పీ హైస్కూల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని మండలాల్లో మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, తుంగతుర్తి మండలం తూర్పుగూడెంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్ పాల్గొన్నారు.

-ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



సూర్యాపేట సద్దుల చెర్వు వద్ద మాట్లాడుతున్న పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రంలో



హుజూర్‌నగర్ మునిసిపల్ కార్యాలయ ఆవరణలో బతుకమ్మలతో మహిళలు



చిలుకూరు మండలకేంద్రంలో బతుకమ్మతో మహిళలు, చిన్నారులు



అర్వపల్లి: కుంచమర్తి గ్రామంలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



సూర్యాపేటలో బతుకమ్మ ఆడుతున్న మునిసిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



మద్దిరాలలో..

వెంకట్‌రెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు : ఎమ్మెల్యే

నూతన్‌కల్, అక్టోబరు 10 : మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు సాబాది వాసుదేవారెడ్డి, తండ్రి వెంకట్‌రెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం వెంకట్‌రెడ్డి మృతదేహానికి ఆయన పూల మాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో మండలాధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తిమార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, నాయకులు కట్ట మల్లారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, చురికంటి చంద్రారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, సైరెడ్డి సుధీర్‌రెడ్డి, పాల్వాయి నాగరాజు పాల్గొన్నారు.

మాచనపల్లిలో వీధి దీపాలు ఏర్పాటు

నూతన్‌కల్, అక్టోబరు 10 : మాచనపల్లి గ్రామంలో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాంతోఅదే గ్రామానికి చెందిన వేల్పుల ఉప్పలయ్య యాదవ్ సుమారు రూ.20 వేల వ్యయంతో 130 ఎల్‌ఈడీ వీధి దీపాలను గురువారం ఏర్పాటు చేయించారు.ఉప్పలయ్యను గ్రామస్తులు అభినందించారు.

మహిళలకు చీరల బహూకరణ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న నిర్వాహకుల కుమార్తెలు

పెన్‌పహాడ్, అక్టోబరు 10: పెన్‌పహాడ్ మండలం దూపాడు గ్రామంలో గురువారం సద్దుల బతుకమ ఆడిన 160 మహిళలకు అదే గ్రామానికి చెందిన దొంగరి జనార్దన్, పత్తిపాక వెంకన్న, దొంగరి నరేష్ చీరల పంపిణీ చేశారు. ఈ చీరలను వారి కుమార్తెల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావు, అత్తి కేశవులు, పిన్నాని సందీప్, సునీల్, వీరయ్య, సోమేశ్వర్‌రావు, సైదులు, అవ్వికా, కృత్తికాలు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభం



వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, అక్టోబరు 10 : మండలంలోని మంచతండా గ్రామ పంచాయతీ ఆవాసం సీతారంతండాలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మంచతండా మాజీ సర్పంచు శారద మాన్సింగ్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు లకావత్ రాములునాయక్, గిరిజన నాయకులు భిక్షం, రవి, గణేష్, నవీన్, రమేష్ పాల్గొన్నారు.

పలు మండలాల్లో వర్షం

సూర్యాపేటటౌన్, అక్టోబరు 10 : జిల్లాలో గురు వారం సాయంత్రం వర్షం కురిసింది. అత్యధికంగా చింత లపాలెంలో 13.2 మిల్లీమీటర్ల, అత్యల్పంగా గరిడేపల్లి 0.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మేళ్లచెర్వులో 10.2 మిల్లీమీటర్లు, కోదాడలో 7.4, నేరేడుచర్లలో 6.6, అనంత గిరిలో 6.0, చివ్వెంలలో 4.8, నడిగూడెంలో 4.2, నాగారం లో 4.1, మోతెలో 4.0, పెన్‌పహాడ్‌లో 3.0, నూతన కల్‌లో 2.9, సూర్యాపేటలో 1.7, చిలుకూరులో 1.5, మట్టంపల్లిలో 1.4, మునగాలలో 0.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో 3.1 మిల్లీ మీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది.

నేరేడుచర్ల : పట్టణంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. బతుకమ్మలను తీసుకువెళ్లే మహిళలు ఇబ్బందులు పడ్డారు.

వేక్ సొసైటీ సభ్యుల రక్తదానం

ఆత్మకూర్(ఎస్), అక్టోబరు 10: గైనిక్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు గురువారం వేక్ సొసైటీ సభ్యు లు రక్తం అందించి ప్రాణాలు కాపాడారు. ఆత్మకూర్(ఎస్) మం డలం నెమ్మికల్ గ్రామానికి మోర పాక వెంకన్న భార్య చంద్రకళకు 'బీ'పాసిటివ్ రక్తం అత్యవసరమని సూర్యాపేటలోని దవాఖాన వైద్యులు చెప్పారు. ఏలె గణేష్ వేక్ సొసైటీ ఫౌండర్ గణేష్ గ్రామస్తులకు సమా చారం అందించడంతో 8మంది గ్రామస్తులు మహిళకు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో మోరపాక సుధా కర్, మోరపాక నగేష్, దండ మధుకర్‌రెడ్డి, పారెల్లి నాగయ్య, మోరపాక జానయ్య, మోరపాక సతీష్, జానయ్యను అభినందించారు.



రక్తదానం చేస్తున్న యువకులు

వైభవంగా లక్ష్మీనరసింహుడి కల్యాణం

మఠంపల్లి, అక్టోబరు 10: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ నృసింహుని క్షేత్రంలో గురువారం రాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహుని నిత్యాకల్యాణం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామివారికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. తర్వాత ఆలయ సంప్రదాయ ప్రకారం ఆర్జిత కైంకర్యాలు నిర్వహించారు తదుపరి కల్యాణ మూర్తులను పరిణయోత్సవ వేదికపైకి వేంచేయించి పుణ్యాహవాచనం కావించారు. పాదప్రక్షాళనం మధుపర్క పూజలు యథావిధిగా చేపట్టారు. మంగాల్యధారణ, యజ్ఞోపవీతధారణలు అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారికి కుంకుమార్చన, విశేషపర్వాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ తంతు నిర్వహిస్తున్న వేదపండితులు

నేడు తొండలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి, అక్టోబరు 10 : మండలంలోని తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేష్ తెలిపారు. గురువారం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డి హాజరవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, నాయకులు జుమ్మిలాల్, సుంకరి జనార్దన్, తిరుమని యాదగిరి, కందుకూరి అంబేడ్కర్, శాగంటి రాములు, మొగుళ్ల జితేందర్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేష్

ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి : సీపీఎం



కొండాపురంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

చిలుకూరు, అక్టోబరు 10 ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మాధవగూడెంలో గురువారం నిర్వహించిన సీపీఎం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రతి మండలంలో ఇంటర్, పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. సీనియర్ నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శిగా రెండోసారి నాగటి చినరాములును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జే నర్సింహారావు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, మేదరమట్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



నేరేడుచర్ల విజయదుర్గా దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ కనకదుర్గాదేవి ఆలయంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

హుజూర్‌నగర్, అక్టోబరు 10 : దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగా హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గాదేవి ఆలయంలో గురువారం అమ్మ వారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాచిమంచి కొండయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం సీఐ చరమందరాజు ప్రారంభించారు.

నేరేడుచర్ల : స్థానిక విజయదుర్గా ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో అమ్మవారు గురువారం విజయదుర్గా దేవి దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మొలుగు శ్రీనివాస శాస్త్రి, ఉగ్రదండి శివప్రసాదశర్మలు ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి అమ్మవారికి ఎర్రగులాబీలతో పుష్పార్చన, చండీ హోమం, రుద్రహోమం భవానీ దీక్ష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేషం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ పాల్గొన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లా కేంద్రంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు.

పెన్‌పహాడ్ : మండలం అన్నారం బ్రిడ్జి గ్రామంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ ఏగ్గడి మురళి-సంధ్య దంపతులు పూజలు చేశారు. పూజారులు పవన్‌శర్మ, నాగరాజుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రజలు భక్తి భావాన్ని, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని కాంగ్రెస్ నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దుర్గామాత పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాపయ్యగౌడ్, మదుకర్‌రెడ్డి, మహారాజు, సంపత్, సోమయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి ఫొటో బహూకరణ



ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డికి ఫొటోను అందజేస్తున్న ఆర్టిస్ట్ డానియేల్

సూర్యాపేట(కలెక్టరేట్), అక్టోబరు 10 : మెదక్ జిల్లాకు చెందిన ప్రొఫెషనల్ ఆర్టిస్ట్ డానియేల్ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అభిమాని. దాంతో ఆయన ప్రతి సంవత్సరం గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చిత్రాన్ని గీసి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ ఏడాది కూడా జగదీష్‌రెడ్డి చిత్రపటాన్ని గీసి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి స్వయంగా ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి ఫొటో అందజేశారు.

గర్భగుడిని తాకిన సూర్యకిరణాలు

నేరేడుచర్ల, అక్టోబరు 10: నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలోని కోదండ రామాలయంలో గురువారం సూర్యకిరణాలు గర్భగుడిలోని సీతారామలక్ష్మణ్ విగ్రహాలపై పడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాఘవశర్మ మాట్లాడుతూ దక్షిణాయంలో అక్టోబరు 6 నుంచి 12 వరకు ప్రతి సంవత్సరం సూర్యకిరణాలు స్వామివారి విగ్రహాలపై పడుతాయని, అలాగే సంక్రాంతి సమయంలో ఈ విధంగా జరుగుతుందని ఈ అరుదైన దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులుఅధిక సంఖ్యలో తరలివచ్చారు.



విగ్రహాలను తాకుతున్న సూర్యకిరణాలు

పేదలకు వరం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

నేరేడుచర్ల, అక్టోబరు 10 : రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం పేదలకు వరం అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. నేరేడుచర్లలో ప్రజాభవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ ఒకే క్యాంపస్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు యల్లబోయిన సింహాద్రి, రావుల సత్యం, గుడిపాటి శ్రీహరి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ఆత్మకూర్(ఎస్), అక్టోబరు 10: మండలంలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన గోలి సురేష్, ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీగా ఎన్నిక కాగా మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. అంబేడ్కర్ కాలనీలోని గ్రంథాలయంలో సురేష్‌ను శాలువాలతో సన్మానించి అంబేడ్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో మనం ఫౌండేషన్ అధ్యక్షుడు గంపల కృపాకర్, గంపల నారాయణ, పురం జాన్, గంపల కరుణాకర్, గరిగంటి రజిత, పవన్ పాల్గొన్నారు.

గిరిజనులకు హక్కు పత్రాలు అందజేయాలి

మఠంపల్లి, అక్టోబరు 10 : మండలంలోని పెదవీడు రెవెన్యూలోని గుర్రంబోడు 540 సర్వే నంబర్‌లోని గిరిజన రైతులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేంతవరకు సీపీఎం అండగా ఉండి ఉద్యమం చేపడుతామని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యపాండునాయక్ అన్నారు. మండల కేంద్రంలో 540 సర్వేనంబర్ బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. గుర్రంబోడు తండాలోని భూ అక్రమణలు తొలగించి నిర్వాసిత రైతులకు హక్కులు కల్పించాలన్నారు. సుమారు 2వేల ఎకరాలు కబ్జాకు గురైతే కేవలం 120 ఎకరాలే గిరిజనులకు చెందిన భూములని తేల్చమని సర్వే అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతుబాలూనాయక్, వినోద్, రాము, చందు, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

చెర్వు కట్టకు మరమ్మతులు చేపడుతాం: ఏఈ

నేరేడుచర్ల, అక్టోబరు 10 : మండలంలోని పెంచికల్‌దిన్నె చెర్వుకట్టకు మరమ్మతు చేపట్టి నీటి వృథాను అరికడుతామని ఎస్ఎస్పీ ఏఈ కె.రాజేశ్వరి తెలిపారు. పెంచికల్‌దిన్నె ఊర చెర్వు అలుగు పక్కన బుంగపడి నీరు వృథాగా పోతుందని సొసైటీ సభ్యులు ఆమెకు తెలిపారు. గురువారం చెర్వుకట్ట బుంగను పరిశీలించారు. నీరు వృథాగా పోతుండడంతో సొసైటీ సభ్యులు తాత్కాలికంగా ఇసుక బస్తాలతో మరమ్మతులు చేపట్టారు. ఈ విషయాన్ని ఆమె దృష్టికి తీసుకు వెళ్లగా ఉన్నతాధికారులకు విషయం తెలిపి మరమ్మతులు చేపడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు యామగాని లచ్చయ్య, సరికొండ నాగయ్య, ఇంజమూరి వెంకటయ్య, యడవెల్లి వెంకటకృష్ణ, రాములు, నాగేశ్వరావు, శాఖమూరి రాము పాల్గొన్నారు.



చెర్వు వద్ద రైతులతో మాట్లాడుతున్న రాజేశ్వరి